క్లుప్తంగా

విద్యార్థులకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న హెచ్‌ఎం

పెనుబల్లి : మండల పరిధిలోని వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శనివారం హెచ్‌ఎం బి. నరసింహారావు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కెనడాలో స్థిరపడిన కె.మహేష్, డా. కె.సతీష్‌లు మంచి మార్కులు సాధించిన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు అందజేశారన్నారు. మరో ముగ్గురు విద్యార్థులకు ఇంటర్మీడియట్‌లో ఏటా రూ.10 వేలు అందజేస్తారన్నారు. ఈ మేరకు వారు అందజేసిన నగదును విద్యార్థులకు పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, రాజు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

మధిర: పట్టణంలోని శ్రీ లక్ష్మీపద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం నిరుపేదలకు అన్నదానం చేశారు. పట్టణానికి చెందిన నల్లగుండ్ల అంజిరెడ్డి, సూర్యదేవర వెంకటకృష్ణ తదితరుల ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు గొండేల ముత్తయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వజ్రాల శ్రీనివాస్‌రెడ్డి, కటకం నర్సింహారావు, చలువాది కృష్ణమూర్తి, తాళ్లూరి కృష్ణసూరి తదితరులు పాల్గొన్నారు.

సుబాబుల్ తోటలో అగ్నిప్రమాదం

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం శివారు సుబాబుల్ తోటలో శనివారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వల్లభి శ్రీనివాసరావు చెందిన నాలుగెకరాల సుబాబుల్ తోటలో మంటలు వ్యాపించగా స్థానికులు ఆర్పే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతు వెల్లడించారు. అలాగే, అష్ణగుర్తి శివారులో వెంపటి వెంకటరమణకు చెందిన మొక్కజొన్న దంటుకు మంటలు అంటుకోగా అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు ఆర్పారు.

లారీని ఢీ కొట్టిన కారు.. ముగ్గురికి తీవ్ర గాయాలు

కొణిజర్ల: ఆగి ఉన్న లారీని వెనక నుంచి కారు ఢీకొట్టిన నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని పల్లిపాడు సమీపాన కోల్డ్ స్టోరేజీ వద్ద శనివారం రాత్రి ఓ లారీ రోడ్డుపక్కన ఆపారు. ఈ క్రమంలో ఖమ్మం నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న కారు వెనక నుంచి ఢీకొట్టగా కారులో ప్రయాణిస్తున్న షహనాజ్, మహబూబ్ ఖాన్, ఇమ్రాన్‌కు తీవ్రగాయాలయ్యాయి. అలాగే, మరో ముగ్గురికి స్వల్ప గాయాలు కావడంతో 108లో ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గేదెలు దొంగిలిస్తూ పట్టుబడిన ముఠా సభ్యుడు

కల్లూరు రూరల్: మండలంలోని వెన్నవెల్లిలో గేదెలను దొంగిలిస్తున్న ముఠాలోని ఓ వ్యక్తిని గ్రామస్తులు బంధించారు. ఇటీవల గ్రామంలో గేదెలు, ఆవులు తరచుగా చోరీ అవుతుండడంతో రైతులు నిఘా వేశారు. ఈ క్రమంలోనే శుక్రవారం అర్ధరాత్రి రెండు ట్రాలీ ఆటోల్లో వచ్చిన పలువురు ఆరు గేదెలను ఎక్కించుకుని వెళ్తుండగా వెంబడించారు. దీంతో కొందరు పరారు కాగా, ఒక వ్యక్తి పట్టుబడగా ఆయనతో పాటు వాహనాల్ని పోలీసులకు అప్పగించారు.

'ప్రజాగర్జన'ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న పోటు ప్రసాద్

తల్లాడ: ఈ నెల 11న కొత్తగూడెంలో భూ సమస్యలపై జరిగే ప్రజాగర్జనను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. తల్లాడలో శనివారం పార్టీ మండల స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల సమస్యలపై పార్టీ ఎల్లవేళలా పనిచేస్తుందన్నారు. గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై మోయలేని భారం మోపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావి శివరామక్రిష్ణ, రామాంజనేయులు, మద్దోజు శ్రవణ్‌కుమార్, రాయప్ప, పటాన్ ఖాన్ పాల్గొన్నారు.

హంగులతో అటానమస్ వైపు..

జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉత్తమ బోధన

- అధునాతన సౌకర్యాలు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- నాక్–ఏ గ్రేడ్ సాధించిన కళాశాల

సండే స్పెషల్



సత్తుపల్లిలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

సత్తుపల్లిటౌన్: విద్యాబుద్ధులు నేర్పి ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్ది.. నాలుగున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అన్ని హంగులతో అటానమస్‌వైపు అడుగులు వేస్తోంది. ఆధునిక సదుపాయాలు కలిగి 859 మంది విద్యార్థులకు విద్య నేర్చుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ చదువుల తల్లిగా విరాజిల్లుతోంది. సత్తుపల్లిలో జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 1979లో స్థాపించారు. గతేడాది ప్రతిష్టాత్మకమైన నాక్–ఏ గ్రేడ్ గుర్తింపు పొందింది. కళాశాలలో మంచి వాతావరణంలో తరగతి గదులు, అనుభవం కలిగిన అధ్యాపకులు, అధునాతన కెమిస్ట్రీ, జువాలజీ, బోటనీ, కంప్యూటర్ ల్యాబ్‌లు ఉన్నాయి. విశాలమైన క్రీడా మైదానం కళాశాల సొంతం. కంప్యూటర్ టీఎస్ స్కిల్స్ నాలెడ్జి సెంటర్‌తో పాటు 25 వేల వరకు పుస్తకాలు, కాంపిటేటివ్ జర్నల్స్, పోటీ పరీక్షల పుస్తకాలతో కూడిన కళాశాల గ్రంథాలయం ఉండడమే కాక లైబ్రరీలో ఇంటర్నెట్ సదుపాయం కల్పించి ఉచిత వైఫై సేవలందిస్తున్నారు.

నిరంతరం పర్యవేక్షణ

విద్యార్థులు శారీరక దారుఢ్యం పెంచుకునేందుకు జిమ్ సౌకర్యం కూడా ఉంది. టీ శ్యాట్ ద్వారా యూనివర్సిటీ ప్రొఫెసర్లతో విద్యాబోధన జరుగుతోంది. మూడు డిజిటల్ క్లాస్ రూంలు, ఒక స్మార్ట్ క్లాస్‌రూం ఉండగా.. 14 సీసీ కెమెరాల ద్వారా నిత్యం పర్యవేక్షిస్తుంటారు. మధ్యాహ్న భోజన పథకం అమలుచేయడమే కాక వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా 15కేవీ సోలార్ విద్యుత్ ప్లాంట్, 10 కేవీ, 5 కేవీ యూపీఎస్‌లు కళాశాలలో ఉండడం మరో ప్రత్యేకత.



జిమ్‌లో విద్యార్థుల కసరత్తు



ల్యాబ్‌లో..

ప్రత్యేకతలు ఇవే..

కళాశాలలో ఎంఫిల్, పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకులు, విశాలమైన తరగతి గదులు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో తరగతుల నిర్వహణ, బాలికల కోసం ప్రత్యేకంగా వెయిటింగ్ హాల్, ఒక ఎన్‌సీసీ యూనిట్, రెండు ఎన్ఎస్ఎస్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగంతో బాలికలకు ప్రత్యేకంగా ఉచిత కరాటే శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టల్ వసతి సదుపాయాలు కల్పించారు. క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుండటంతో వాలీబాల్, ఫుట్‌బాల్, ఖో–ఖో క్రీడల్లో కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో రాణిస్తున్నారు. సాంస్కృతిక పోటీల్లోనూ యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు.

ఉమ్మడి జిల్లా నుంచి విద్యార్థులు



సమా కళాశాలకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి విద్యార్థులు వస్తున్నారు. పీజీలో ఎంకాం కోర్సు అందుబాటులో ఉంది. నూతనంగా 35 కంప్యూటర్లతో కామర్స్ ల్యాబ్, రూసా నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణం జరిగాయి. ఎక్కడా లేని విధంగా బాలికల కోసం ప్రత్యేకంగా వెయిటింగ్‌హాల్ ఏర్పాటు చేశాం. దోస్త్ వెబ్ ఆప్షన్‌లో జేవీఆర్ కళాశాల ఆప్షన్‌గా ఎంచుకుని మా కళాశాలలో చేరాలి.

– పాసెం రామచంద్రరావు, ప్రిన్సిపాల్

రైతులకు ఏం చేశారని ఈ సంబురాలు?



మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

సత్తుపల్లి: దుక్కులు దున్ని రైతులు నారు పోసుకుంటున్నా కూడా యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఇంకా పూర్తికాక పోవడం బీఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులపై ఉన్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని, రైతులకు ఏం మేలు చేసారని సంబురాలు చేస్తున్నారని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతులను చిన్నచూపు చూస్తూ, రైతు ప్రభుత్వంగా చెప్పుకునే బీఆర్ఎస్ పార్టీ సంబరాలు చేయడం శోచనీయమన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేని స్థితిలో తెలంగాణ రాష్ట్రం కొట్టుమిట్టాడుతుందన్నారు. కేసీఆర్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు తొమ్మిదేళ్లు గడుస్తున్నా కనీసం రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందన్నారు. ఈ సమావేశంలో ఉడతనేని అప్పారావు, భాస్కరిణి వీరంరాజు, నాయుడు రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఏడు సీఎన్‌జీ స్టేషన్లు



స్టేషన్‌ను ప్రారంభించిన కోనా జనార్దన్‌రావు

మధిర: ఉమ్మడి జిల్లాలో నానాటికీ పెరుగుతున్న సీఎన్‌జీ వాహనాలను దృష్టిలో ఉంచుకుని ఏడు సీఎన్‌జీ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు మెగా గ్యాస్ ప్రాజెక్ట్ ఉమ్మడి జిల్లా మేనేజర్ వంశీకృష్ణ తెలిపారు. మధిరలో ఏర్పాటు చేసిన గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌ను శనివారం వ్యాపారవేత్త కోనా జనార్దన్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం పట్టణంలో మూడు, మధిర, భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెంలో ఒక్కో స్టేషన్ ఏర్పాటుచేయగా, మరో నెలల్లో ఇంకా 15 సీఎన్‌జీ గ్యాస్ స్టేషన్లు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారి కోనా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను జయప్రదం చేయండి

ఏన్కూరు: ఈనెల 12 వరకు నిర్వహించే తెలంగాణ ప్రజా అకాంక్షల దీక్ష దివస్‌ను జయప్రదం చేయాలని సీపీఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఎస్‌కె.లాల్‌మియా కోరారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 3 నుంచి 6 వరకు గ్రామాల్లో గ్రూపు సమావేశాలతో కరపత్రాలను ప్రజలకు అందజేసి చైతన్యం చేయలన్నారు. 7 నుండి 11 వరకు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా, 12న కలెక్టర్ ఎదుట ధర్నా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండే వెంకటేశ్వర్లు, గుడ్ల పుల్లమ్మ, ఎం.నర్సింహరావు, రాంబాబు, వెంకన్న, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పెనుబల్లి : రోడ్డుగా అడ్డుగా వచ్చిన గేదెను ఢీకొన్న ద్విచక్రవాహనదారుడికి గాయాలయ్యాయి. సత్తుపల్లి మండలం కాకర్లపల్లికి చెందిన ఈదర రవి ద్విచక్రవాహనంపై కల్లూరు నుండి సత్తుపల్లి వైపు వెళ్తుండగా మండలంలోని రామచందర్‌రావు బంజర్ వద్ద అడ్డొచ్చిన గేదెను ఢీకొన్నాడు. ఈ ఘటనలో రవికి గాయాలు కాగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

ప్రభుత్వ బడుల్లోనే ఉత్తమ విద్య

మధిర: నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యాన ఖమ్మంపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం బడిబాట నిర్వహించారు. హెచ్‌ఎం ఎస్.కే నాగుల్ మీరా, ఉపాధ్యాయులు తూమాటి కృష్ణారెడ్డి, షేక్ మదార్ సాహెబ్, కొమ్ము శ్రీనివాసరావు, రేగళ్ల బ్రహ్మారెడ్డి, కె.సునీత, చల్లా జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ మువ్వా పద్మజ పాల్గొన్నారు.

కొణిజర్ల: రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే చిన్నారులకు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని ఏఎంఓ రవికుమార్, సీఎంఓ రాజశేఖర్‌లు అన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో శనివారం నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో వారు పాల్గొన్ని పాఠశాలల ఉపాధ్యాయులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోదుగు శ్యాంసన్, ఎస్ఎంసీ చైర్మన్ కాటేపల్లి సీతారామయ్య, సర్పంచ్ దొడ్డపనేని జ్యోతి, కృష్ణార్జునరావు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని గొల్లెనపాడులో యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు కే.సీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి కూలీలకు సర్కారు బడుల్లో బోధించే విద్యాపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: మండల కేంద్రంలో శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 12 వరకు మండలంలో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటమ్మ తెలిపారు. అంగన్‌వాడీ టీచర్‌లు, అమరనేని సుశీల, అరుణ పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఏసీడీపీఓ వీరభద్రమ్మ, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, రాజ్యలక్ష్మీ, అనిత, శైలజ, పద్మ పాల్గొన్నారు.

కల్లూరు: మండలంలోని కప్పలబంధం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ నందిగామ ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ గద్దల సత్యం, హెచ్‌ఎమ్ బీరవల్లి శ్రీనివాసరావు, హెచ్‌ఎం పాకాల రమేష్, ఉపాధ్యాయులు రాంబాబు, ఆనంద్‌బాబు, రాములు, మాధవి, నాగమణి, టీచర్లు, ఎలీన, భారతి, భవాని, కోటమ్మ, సుజాత పాల్గొన్నారు.



మధిర: ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు



కొణిజర్ల: సింగరాయపాలెంలో ఇంటింటి ప్రచారం



వైరారూరల్: గొల్లెనపాడులో..



ఏన్కూరు: అంగన్‌వాడీ ఆధ్వర్యంలో..



బోనకల్: ముష్టికుంట్లలో..



కల్లూరు: కప్పలబంధంలో..

రైతు సంక్షేమానికి పెద్ద పీట

ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

- జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, వైరా ఎమ్మెల్యే రాములునాయక్
- భారీగా ర్యాలీలు
- రైతులతో సహపంక్తి భోజనాలు..
- పలుచోట్ల రైతువేదికల్లో సబ్సిడీ విత్తనాల పంపిణీ



ఎర్రుపాలెం: రామన్నపాలెంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్



వైరారూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాములు నాయక్

ఎర్రుపాలెం: దేశంలోనే ఎక్కడా లేని రీతిలో తెలంగాణా రాష్ట్రంలో రైతుల సంక్షేమానికే సీఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తున్నారని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. శనివారం మండలంలోని అన్ని రైతు వేదికల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించగా రామన్నపాలెం రైతువేదిక కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ పాల్గొని రైతులనుద్దేశించి మాట్లాడారు. రైతులతో కలిసి సంహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేశారు. మండలంలోని తక్కెళ్లపాడు, బనిగండ్లపాడు,బుచ్చిరెడ్డిపాలెం, ఎర్రుపాలెం, జమలాపురం, మీనవోలు రైతువేదికల్లో రైతు దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, తహసీల్దార్ తిరుమలాచారి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి కె విజయభాస్కరరెడ్డి, ఏసీడీపీఓ జి కృష్ణశ్రీ, రైతుబంధు మండల కన్వీనర్ వేమిరెడ్డి బాలరాఘవరెడ్డి, ఏఈఓలు ధాత్రి, సుష్మ, బాలకృష్ణ, అర్చన, కృష్ణకుమారి, అనూష, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంబి సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్లు మదన్‌రెడ్డి, అక్కిరెడ్డి, శ్రీనివాసరావు, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతుబంధు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతును రాజును చేసిన ఘనత కేసీఆర్‌దే..

వైరారూరల్: రైతును రాజు చేసిన ఘనత దేశ వ్యాప్తంగా సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. మండలంలోని ఖానాపురం గ్రామంలో రైతు సంబురాల్లో ఆయన పాల్గొని రైతులతో కలిసి భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. తర్వాత పశువైద్యశాఖ ఆధ్వర్యంలో కృతిమ గర్భధారణ ద్వారా జన్మించిన మేలు రకమైన ఆవు దూడలను పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సభ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వాలన చేసిన ప్రారంభించి మాట్లాడారు. ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, ఏడీఏ బాబురావు, తహసీల్దార్ నారపోగు అరుణ, ఎంపీడీ శ్రీదేవి, ఏఎంసీ సెక్రటరీ నాగేశ్వరి, ఎంపీఓ జ్యోత్స్నదేవి మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, రైతుబంధు మండల కన్వీనర్ యరమాల రవీందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్. లాల్ మహ్మద్, సర్పంచులు షేక్. షరీఫర్హద్ వేమిరెడ్డి విజయలక్ష్మీ, కోట ఏలీషా, వేల్పుల జయరాజు ఎంపీటీసీ యరమాల సౌజన్య, నాయకులు పసుపులేటి మోహన్‌రావు, కట్టా కృష్ణార్జున్‌రావు, పాల్గొన్నారు.



ఏన్కూరులో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

ఏన్కూరు: మండల పరిధిలోని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బయ్యారపు అశోక్, వ్యవసాయాధికారి నర్సింహరావు ఏపీఎం పి.హరినారాయణ, ఏఈ రంజిత్‌కుమార్, ఏపీఓ కృష్ణ, ఏఈ ప్రవీణ్ పాల్గొన్నారు.



కారేపల్లి: మాట్లాడుతున్న ఎంపీపీ శకుంతల

కారేపల్లి: మండలంలోని ఉసిరికాయలపల్లి రైతు వేదిక వద్ద సర్పంచ్ బానోతు బన్సిలాల్, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సింగరేణి ఎంపీపీ మాలోతు శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ శ్రీనివాసరావు, వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మండల స్పెషలాఫీసర్ అజయ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్యాల శ్రీదేవి, ఏఓ ఉమామహేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్, ఐబీ ఏఈ నాగయ్య, సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



ముదిగొండలో ట్రాక్టర్ ర్యాలీ ..

ముదిగొండ: మండలంలో రైతులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్‌ల ద్వారా ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గ, సర్పంచ్ మందరపు లక్ష్మీ, ఏఓ రాధ, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, స్వాతి, నీరజ, పసుపులేటి వెంకట్, ఎర్ర వెంకన్న, బంకా మల్లయ్య, దామోదర్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

సంబురాల పరిశీలన..

ముదిగొండ మండలంలోని రైతు వేదికల్లో నిర్వహిస్తున్న రైతు దినోత్సవ సంబురాలను ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్ పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం తహసీల్ రికార్డులు పరిశీలించారు.



కొణిజర్ల: రైతులకు భోజనం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

కొణిజర్ల: మండల కేంద్రం కొణిజర్లలోని రైతువేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ చంద్రావతి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సహపంక్తి భోజనాల్లో రైతులకు భోజనాలు వడ్డించారు. ఎంపీటీసీ కె స్వర్ణలత, నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతు దినోత్సవ వేడుకలు జరిగాయి. అన్నారుగూడెంలో ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, తల్లాడలో సొసైటీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ట్రాక్టర్ ర్యాలీనీ ప్రారంభించారు. కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ గంటా శ్రీలత, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఏఓ ఎండి.తాజుద్దీన్, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, ఎస్ఐ సురేష్, ఈఓ ఉమా, షేక్ ఈసూబ్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవీఆర్, ఏఈఓ గురుమూర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెనుబల్లి : ఎడ్లబండ్లతో రైతుల ర్యాలీ..

పెనుబల్లి : మండల వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల వద్దకు రైతులు పెద్ద ఎత్తున చేరుకొని సంబరాల్లో పాల్గొన్నారు. తాళ్లపెంట రైతు వేదికలో నిర్వహించిన వేడుకలకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కార్యకర్తలతో కలిసి ట్రాక్టర్ ర్యాలీగా తరలి వెళ్లారు.



కల్లూరు రూరల్: చంద్రుపట్లలో ర్యాలీ..

కల్లూరు రూరల్: మండలంలోని రైతువేదికల్లో రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ కట్ట అజయ్‌కుమార్, ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్ , జిల్లా రైతు సమితిసభ్యులు పసుమర్తి చందర్ రావు, యాఖుబ్ అలీ, ఏఓ ఎం.రూప, ఏఈవోలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



తల్లాడలో ట్రాక్టర్ల ర్యాలీ..